www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## ఆపరేషన్ సిందూర్‌పై మేం రాజకీయం చేయడం లేదు



**హైదరాబాద్ జూన్ 01 (సిద్దిపేట పవర్):**

వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ‘‘రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలి’’ అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

సంపుటి: 01 | సంచిక: 73 | హైదరాబాద్ | ఆదివారం | 01-06-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

# ఈగ కూడా వాలనివ్వను

## కేసీఆర్‌కు ఒక కన్ను బీఆర్ఎస్

మరొక కన్ను తెలంగాణ జాగృతి

కాళేశ్వరం కమిషనా? కాంగ్రెస్ కమిషనా?

తెలంగాణ వాదాన్ని నిలబెట్టింది జాగృతి

బీజేపీ, కాంగ్రెస్‌కు జాగృతి సత్తా ఏంటో చూపిస్తాం

గోదావరిలో తెలంగాణ వాటాను కాపాడాలి

లేదంటే జాగృతి పవర్ ఏంటో చూపిస్తాం

రేవంత్.. ఏపీ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాడు

ఆయనకు సీఎం కుర్చీలో కూర్చొనే అర్హత లేదు

ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక

తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ప్రారంభం



**హైదరాబాద్ జూన్ 01 (సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు.కేసీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఒక కన్ను అయితే, తెలంగాణ జాగృతి మరొక కన్ను అని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా చేపడుతున్నట్లు ప్రకటించారు. శనివారం కవిత హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన ఇంటికి సమీపంలో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రీ బాయి పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, గోదావరి జలాల్లో

..మిగతా 2లో

## గో సంరక్షణకు యాక్షన్ ప్లాన్

ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలి

దేవాలయాలు, కళాశాలల్లో గోశాలలు నిర్మించాలి

ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ



2

## కాంగ్రెస్ వంద రోజుల్లో

## ఆరు గ్యారంటీలని అటకెక్కించింది..

బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు

వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది



2



## సన్నాలకు బోనసేది?

ఊరించి ఉసూరుమనిపిస్తున్న కాంగ్రెస్ సర్కారు

రాష్ట్రమంతటా లక్షల మంది రైతుల ఎదురుచూపులు

ఇస్తరా.. ఇవ్వరా..? స్పష్టతనివ్వని అధికారులు

ఇదే అదనుగా చేతులెత్తేస్తున్న విత్తన కంపెనీలు

రెంటికీ చెడ్డ రేవడిలా మారుతున్న అన్నదాతల పరిస్థితి



2



2

## పొలిటికల్ మీటింగ్సేనా?

ప్రజా సమస్యలపై మీటింగ్ పెట్టరా?

ఏడాదిన్నర కావస్తున్నా పట్టించుకోరా?

రెండు నెలల్లో మంచినీరు ఇవ్వాలి

లేదంటే జల మండలిని ముట్టడిస్తాం

పీసీసీ ప్రెసిడెంట్‌కు పరిపక్వత లేదు

ఎంపీ ఈటల రాజేందర్

## ధైర్యం లేదా?

**దిగజారుడు రాజకీయాలు సిగ్గు చేటు**

**సూటిగా ఎదుర్కొనే దమ్ములేదా?**

**మీ లాగా చిల్లర రాజకీయాలు చేయను**

**పీసీసీ చీఫ్‌పై మాజీ మంత్రి హరీశ్ ఫైర్**

**హైదరాబాద్ జూన్ 01 (సిద్దిపేట పవర్):**

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. తనను సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడి హోదాలో

..మిగతా 2లో



## పొగచూరుతున్న బతుకులు

పొగాకుతో ఏటా 13లక్షల మరణాలు

దేశంలో 25 కోట్ల మంది వినియోగం

క్యాన్సర్‌తో కుటుంబాలు ఛిన్నాభిన్నం



2

# ఈగ కూడా వాలనివ్వను



మొదటిపేజీ తరువాయి

హక్కు తెలంగాణకు ఉండాలని కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని గుర్తు చేశారు. ప్రతీ ఏడాది 20 లక్షల ఎకరాలకు కాళేశ్వరం ద్వారా నీళ్లు అందిస్తున్నందుకు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారా? కోటి ఎకరాల మాగాణిగా తెలంగాణను చేసినందుకా? రైతు బీమా, రైతు బంధు పథకాలను ప్రవేశ పెట్టినందుకా? తెలంగాణ ప్రజలకు మేలు చేసినందుకు నోటీసులు ఇచ్చారా అని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషనా? లేక కాంగ్రెస్ కమిషనా? అని నిలదీశారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడమంటే యావత్తు తెలంగాణకే నోటీసులు ఇచ్చినట్లని స్పష్టం చేశారు.

**రేవంత్ రెడ్డి జై తెలంగాణ అనాలి**

కేసీఆర్ తెలంగాణ సోయితో పరిపాలన చేశారని కవిత చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి కనీసం జై తెలంగాణ అనకపోవడం మన ఖర్మ అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి జై తెలంగాణ అనాలని, అమరులకు నివాళులర్పించాలని డిమాండ్ చేశారు. జై తెలంగాణ అనని వారికి, అమరవీరులకు నివాళులులర్పించని వారికి సీఎం కుర్చీలో కూర్చొనే అర్హత లేదన్నారు. తెలంగాణ గ్రహచారం బాగలేక తెలంగాణకు రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని మండిపడ్డారు. కేసీఆర్ పిడికిలికెత్తి బయటికి వస్తేనే తెలంగాణ వచ్చిందని, తెలంగాణ వచ్చింది కాబట్టే ఇవాళ వాళ్లు అధికారంలో ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. యువతకు స్వయం ఉపాధి కోసం ప్రారంభిస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం పేరు మార్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు సంబంధం లేని రాజీవ్ గాంధీ పేరు పెట్టడం సరికాదని, అమరులు శ్రీకాంతా చారి లేదా యాదిరెడ్డి లేదా ప్రజాకవి కాళోజీ లేదా మాజీ ప్రధాని పీవీ పేరు పెట్టాలని సూచించారు. జాగృతి సంస్థను ప్రారంభించి దాదాపు 18 సంవత్సరాలు కావస్తున్నదని, తెలంగాణ ప్రజలకు సంబంధించి ఏ అంశంపై అయినా బలంగా గొంతెత్తిందని వివరించారు.

**ఎందుకు సీఎం అంత బలహీనంగా ఉన్నారు**

తెలంగాణ నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టును నిర్మించి నీళ్లు తరలించాలనుకుంటున్నా సీఎం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. ఎందుకు సీఎం అంత బలహీనంగా ఉన్నారని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఎందుకు పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నదుల అనుసంధానాన్ని తుపాకులగూడెం నుంచి చేపట్టాలని ప్రతిపాదించారని, కానీ, ఆనాడు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకుండా ఇచ్చంపల్లి నుంచి చేపడుతామని చెప్పిందని వివరించారు. కానీ, ఇప్పుడు పోలవరం నుంచి 200 టీఎంసీల గోదావరి నీళ్లను తరలించే ప్రయత్నం జరుగుతున్నదని తెలిపారు. గోదావరి నీళ్లను తెలంగాణకు శాశ్వతంగా దూరం కానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2న సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీఎం కేంద్రాన్ని డిమాండ్ చేయాలని సూచించారు. తెలంగాణ కోసం బీజేపీ నాయకులు మాట్లాడకపోవడం దారుణమని మండిపడ్డారు. 8 మంది ఎంపీలను గెలిపించినా కేంద్రం నుంచి ఒక్క రూపాయిని తీసుకురాలేదని, ఆంధ్రప్రదేశ్ నీళ్లు తరలించుకుపోతుంటే అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను కాపాడకపోతే తెలంగాణ జాగృతి పవర్‌ను చూపిస్తామన్నారు. బీసీ బిల్లును కేంద్రం డీప్ ఫ్రిడ్జ్‌లో పెట్టే ప్రయత్నం చేస్తే బీజేపీకి సెగ తాకే విధంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. రైల్ రోకో వంటి కార్యక్రమాన్ని చేడుతామని హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు జాగృతి పోరాటం చేస్తుందని, మహిళలకు రూ.2500, ఆడపిల్లలకు స్కూటీలు సాధించే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు.

# ధైర్యం లేదా?

మొదటిపేజీ తరువాయి

ఉండి చిల్లర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పీసీసీ వ్యాఖ్యలపై హరీశ్ రావు శనివారం 'ఎక్స్' వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువలకు తిలోదకాలు ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారన్నారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్ధాలు, నిజం అయిపోవన్నారు. పెళ్ళిలోనో, చావులోనో కలిసిన సందర్భాలే తప్ప మీరు ఆరోపించినట్లు ఇతర పార్టీ నాయకులను గానీ, తమ పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గానీ ఎప్పుడూ వ్యక్తిగతంగా కలిసింది లేదని స్పష్టం చేశారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మీ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ది పొందాలని చూడనని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని, స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలుపై దృష్టి పెట్టాలని మహేశ్ కుమార్ గౌడ్‌కు సూచించారు.

**రాష్ట్రంలో కరెంటు కోతలు**

రాష్ట్రంలో కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఒకవైపు కరెంట్ కోతలు, మరోవైపు ఆస్పత్రిలో ఉన్న జనరేటర్ పని చేయదు, చివరకు సెల్ ఫోన్ లైట్ వెలుతురులో చికిత్స చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. 300కు పైగా పేషెంట్లు వచ్చే జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి పరిస్థితి ఇలా ఉంటే, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఇతర ఆస్పత్రుల పరిస్థితి ఎలా ఉన్నట్లు అని ప్రశ్నించారు. ఏడాదిన్నరగా పాలన పడకేసిందని మండిపడ్డారు. పేదలకు వైద్యం అందకుండా పోతున్నది, సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా గాలిలో మెడలు కట్టడం మానేసి, కనీస సౌకర్యాలు కల్పించండి అని సూచించారు.

# పొలిటికల్ మీటింగ్సేనా?


- ప్రజా సమస్యలపై మీటింగ్ పెట్టరా?
- ఏడాదిన్నర కావస్తున్నా పట్టించుకోరా?
- రెండు నెలల్లో మంచినీరు ఇవ్వాలి
- లేదంటే జల మండలిని ముట్టడిస్తాం
- పీసీసీ ప్రెసిడెంట్‌కు పరిపక్వత లేదు
- ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్ జూన్ 01(సిద్దిపేట పవర్):** సీఎం రేవంత్ రెడ్డికి పొలిటికల్ మీటింగ్స్ తప్పా, ప్రజా సమస్యలపై మీటింగ్ పెట్టే తీరిక లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. శనివారం ఆయన జీహెచ్ఎంసీ బీజేపీ కార్పొరేటర్లతో కలిసి జలమండలి ఎదుట ధర్నాకు దిగారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం దోస్తీ.. సమస్యలతో ప్రజల కుస్తీ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఈటల మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా సమస్యలను పరిష్కరించే దిక్కు లేకుండా పోయిందని విమర్శలు చేశారు. వర్షాకాలం సమీపిస్తున్నదని, భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లకు తాగునీటి సరఫరా అందించాలన్నారు. నగరం మురికి కూపంగా మారిందని, ఈ పరిస్థితి నుంచి గట్టెక్కించాలని ఆయన కోరారు. అనంతరం జలమండలి ఎండీతో ఈటల సమావేశమై మాట్లాడారు. రెండు నెలల్లో ప్రలజకు మంచినీరు ఇవ్వకపోతే జలమండలిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధమని తెలిపారు. అనంతరం హైదరాబాద్ జిల్లా అభివృద్ధిపై జరిగిన సమీక్షకు ఈటల హాజరై మాట్లాడారు. వర్షాకాలం వచ్చినా ఓపెన్ నాలాలో పూడిక తీయలేదన్నారు. మునిగిపోయే ప్రాంతాలను గుర్తించి మునగకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారో ఈ మీటింగులో తెలపాలన్నారు. స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్ఎన్‌డీపీ) నిలిచిపోయిందని, దాన్ని కొనసాగించాలన్నారు. అనేక శాఖలను ముఖ్యమంత్రి తన వద్దే పెట్టుకున్నారని, ఆయనకు రాజకీయాలు తప్ప సమీక్ష చేయడానికి తీరడంలేదని విమర్శలు చేశారు. హైదరాబాద్ పరిస్థితి పైన పటారం లోన లోటారంలా ఉన్నదన్నారు. రాష్టట ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామంటున్నారని, ఏ నియోజకవర్గం వారికి ఆ నియోజకవర్గంలోనే ఇల్లు ఇవ్వాలని ఈటల డిమాండ్ చేశారు. ముందుగా సొంత స్థలంలో ఇల్లు కట్టుకునే వారికి మంజూరు చేయాలన్నారు. దూరంగా ఇవ్వడం వల్ల పేదలు ఉపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు.

# పశువుల కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా పోలీస్ కమిషనర్

**నిజామాబాద్,మే 31(సిద్దిపేట పవర్ ):**బోధన్ డివిజన్ పరిధిలోని సాఠాపూర్ మరియు బోర్గాం గ్రామ సరిహద్దులో ఉన్నటు వంటి పశువుల కొనుగోలు కేంద్రాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఐపీఎస్ క్షుణ్ణంగా శనివారం తనిఖీలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కమిషనర్ పశువుల కొనుగోలుకు సంబంధించినటు వంటి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.ఎక్కడ కూడా ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ తనిఖీలో బోధన్ ఏసీపి శ్రీనివాస్,రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్,జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ తదితరులు పాల్గొనడం



# సన్నాలకు బోనసేది?

- ఊరించి ఉసూరుమనిపిస్తున్న కాంగ్రెస్ సర్కారు
- రాష్ట్రమంతటా లక్షల మంది రైతుల ఎదురుచూపులు
- ఇస్తరా.. ఇవ్వరా..? స్పష్టతనివ్వని అధికారులు
- ఇదే అదనుగా చేతులెత్తేస్తున్న విత్తన కంపెనీలు
- రెంటికీ చెడ్డ రేవడిలా మారుతున్న అన్నదాతల పరిస్థితి



**హైదరాబాద్ జూన్ 01(సిద్దిపేట పవర్):** సన్నరకం ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మద్దతు ధరతోపాటు అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, ఇప్పుడు ఆ విషయాన్ని మరచిపోయింది. ప్రస్తుత యాసంగి సీజన్‌లో గత రెండునెలలుగా కొనుగోళ్లు జరుగుతున్నా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క రైతుకు కూడా సన్నాలకు బోనస్ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దంపడుతున్నది. వానకాలం పంటలు వేసుకోవాల్సిన సమయం ఆసన్నమైన తరుణంలో బోనస్ డబ్బుల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇవ్వడం లేదు కాబట్టి.. తాము అదనపు రేటు ఇవ్వబోమంటూ సీడ్ కంపెనీదారులు కొర్రీలు పెడుతున్నారు. దీంతో రైతుల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారింది. బోనస్ ఇస్తారా? ఇవ్వరా? ఇస్తే ఎప్పుడిస్తారన్న దానిపై అధికారులు, ప్రభుత్వం స్పష్టతనివ్వకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే బోనస్ రూపంలో రైతులకు రూ.87.65 కోట్ల బోనస్ రావాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి.

**ఏదీ బోనస్..?**

ఈ యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు సన్నాలకు బోనస్ ఇవ్వని ప్రభుత్వం గత వానకాలంలో కూడా మూడు నెలల తర్వాత జమచేసింది. అప్పట్లో రైతులు ఆందోళనకు దిగితే తప్ప బోనస్ జమ చేయలేదు. ఇంకా కొంతమందికి అప్పటి బోనస్ బకాయిలున్నాయని తెలిసింది. ఈ యాసంగి సీజన్‌లోనైనా విక్రయించిన సన్నాలకు, ఐదు, పది రోజుల్లోనే బోనస్ వస్తుందని రైతులు ఆశించారు. కానీ వారి ఆశలు ఈసారి కూడా నెరవేరడం లేదు. రాష్ట్ర ఖజానా అంతంత మాత్రంగానే ఉందని, పదేపదే సీఎం రేవంత్‌రెడ్డి చెప్తున్న నేపథ్యంలో సన్నాలకు బోనస్ వస్తుందా? లేదా? అన్న మీమాంసలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. తాము అధికారంలోకి వస్తే పండించిన ప్రతి పంటకు కనీస మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ గద్దెనెక్కిన విషయం తెలిసిందే. కానీ సన్న రకం ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తిస్తుందని చెప్పి, అదైనా క్రమంగా ఇవ్వడం లేదు. దొడ్డు రకం ధాన్యంతో కలిపి సన్న రకాలను కొనుగోలు చేస్తున్న సర్కారు, కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2,320 చెల్లించి, బోనస్‌ను మాత్రం పెండింగ్‌లో పెడుతున్నది.

**కరీంనగర్ జిల్లాలో 87.65 కోట్ల బకాయి**

రాష్ట్రవ్యాప్తంగా బోనస్ కోసం లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్నారు. ఒక్క ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే రూ.87.65 కోట్ల బోనస్ రైతులకు రావాల్సి ఉంది. ఈ సీజన్‌లో కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు 31,612 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం కొనుగోళ్లు జరుగగా, వీటికి ప్రతి క్వింటాలుకు రూ.500 చొప్పున రూ.15.81 కోట్లు బోనస్ చెల్లించాల్సి ఉంది. ఇప్పుడు సర్కారు బోనస్ ఇవ్వడం లేదు కాబట్టి సీడ్స్ కంపెనీలు సైతం క్వింటాలుకు రూ.2,500 మాత్రమే చెల్లిస్తామంటూ కొర్రీలు వేస్తున్నాయి. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఇటీవల ఇదే విషయమై వివాదం చోటుచేసుకుంది. ప్రభుత్వం బోనస్ ఇస్తే తాము కూడా మిగిలిన డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు

# గో సంరక్షణకు యాక్షన్ ప్లాన్

- ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలి
- దేవాలయాలు, కళాశాలల్లో గోశాలలు నిర్మించాలి
- ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ

**హైదరాబాద్ జూన్ 01(సిద్దిపేట పవర్):** రాష్ట్రంలో గో సంరక్షణకు యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం ముఖ్యమంత్రి హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆఫీసర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ, గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని అధికారులను ఆదేశించారు. గో సంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలలు ఏర్పాటు చేయాలన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు వేగంగా ఏర్పాటు చేయాలన్నారు. అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి తనకు రిపోర్టు ఇవ్వాలని సీఎం కోరారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎన్కెపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ఖరారు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది.

# కాంగ్రెస్ వంద రోజుల్లో అరు గ్యారంటీలని అటకెక్కించింది..

- బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు
- వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది

**హైదరాబాద్ జూన్ 01(సిద్దిపేట పవర్):** కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీలని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు.

ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పోయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపోందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు.. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు.

కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఅర్ఎస్, బిజేపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజేపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఅర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఅర్ఎస్ అడ్డుకున్నా బిజేపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజేపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల ఆర్ట్ ప్రొడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఅర్ జోకర్ అని ఎద్దేవా చేశారు.

# పొగచూరుతున్న బతుకులు

- పొగాకుతో ఏటా 13లక్షల మరణాలు
- దేశంలో 25 కోట్ల మంది వినియోగం
- క్యాన్సర్‌తో కుటుంబాలు ఛిన్నాభిన్నం

**హైదరాబాద్ జూన్ 01(సిద్దిపేట పవర్):** దేశంలో పొగాకు వినియోగం అతిపెద్ద సమస్యగా మారింది. హానికారకమని తెలిసినా చాలామంది దీని బారినపడి ఇబ్బందులు కొనితెచ్చుకుంటున్నారు. దేశంలో 25 కోట్ల మందికి పైగా పొగాకు వినియోగదారులు ఉన్నట్టు ప్రజారోగ్య నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఏటా 13లక్షల మంది పొగాకు వినియోగం కారణంగా మరణిస్తున్నారు. దేశంలోని క్యాన్సర్ కేసుల్లో మూడింట ఒక వంతు పొగాకు వినియోగం ద్వారా సంభవిస్తున్నాయి. క్యాన్సర్‌తో పాటు గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులకు పొగాకు వినియోగమే కారణమవుతున్నది.

**పొగాకు వినియోగంతో వచ్చే వ్యాధులు**

**క్రోనిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ వ్యాధి (సీవోపీడీ):** ఊపిరితిత్తుల్లో వాయుప్రవాహానికి ఆటంకం కలిగిస్తుంది. వ్యాధి తీవ్రమైతే శ్వాస తీసుకోవడం ఇబ్బంది కరంగా మారుతుంది. క్రమంగా ఊపిరితిత్తుల పనితీరును దెబ్బతీస్తుంది.

**గుండె సంబంధిత వ్యాధులు:**

పొగాకు వాడకం వల్ల ధమనులు ఇరుకుగా మారి రక్తప్రసరణ తగ్గుతుంది. తద్వారా కరోనరీ హార్ట్ వ్యాధి వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ధూమపానం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అంతేకాక రక్తం గడ్డ కట్టే అవకాశం పెరుగుతుంది. ఇది గుండెపోటుకు దారి తీస్తుంది. గుండెకు ఆక్సిజన్ సరఫరా తగ్గించడంతో పాటు గుండె కండరాన్ని బలహీన పరుస్తుంది.

ఊపిరితిత్తుల, నోటి క్యాన్సర్: ధూమపానం దాదాపు 85శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులకు కారణమవుతున్నది. పొగాకు వాడకంతో నోరు, గొంతు, అన్నవాహిక వంటి ఇతర క్యాన్సర్‌లకు దారి తీస్తున్నది.

**సంతానోత్పత్తిపై ప్రభావం**

ధూమపానం మహిళల సంతానోత్పత్తిపై ప్రభావం చూపడంతో పాటు గుండెపోటుకు కారణమవుతున్నది.

**పొగాకు మానేందుకు పలు థెరపీలు**

చాలా మంది యువత సిగరెట్లు తాగుతున్నారు. అది అలవాటుగా మారి జీవితాలను నాశనం చేస్తున్నది. ప్రస్తుతం పొగాకు వినియోగం మానేసేందుకు పలు థెరపీలు ఉన్నాయి. నికోటిన్ రిప్లేస్‌మెంట్ థెరపీలో భాగంగా నికోటిన్ చూయింగమ్స్ అందుబాటులోకి వచ్చాయి. కాగ్నేటివ్ బిహేవియర్ థెరపీతో బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నాం. గ్రూప్ థెరపీతో పొగాకు మానేసిన వారి స్టోరీలను బాధితులకు చెప్తున్నాం. వారితోనే బాధితులకు కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నాం. కొంతమంది మహిళలు కూడా సిగరెట్లు కాలుస్తున్నారు. వారిలో సంతానోత్పత్తి సమస్యలతో పాటు పుట్టిన శిశువులకు అవిటితనం వస్తున్నది. ప్రభుత్వం కూడా మెడికల్ కాలేజీల్లో నికోటిన్ థెరపీని స్టార్ట్ చేసింది. పొగాకు మానేయాలని అనుకునేవారు వెంటనే డీఅడిక్షన్ సెంటర్లు, సైకియాట్రిస్ట్‌లను సంప్రదించాలి.

# ముచ్కూర్ గ్రామస్తుడు హఠాత్ మరణం

**నిజామాబాద్,మే 31(సిద్దిపేట పవర్ ):**భీంగల్ మండలం ముచ్చుకూర్ గ్రామానికి చెందిన కురకుల మురళి 63 సంవత్సరాలు శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో వీరబ్రహ్మేంద్రస్వామి గుడికి వస్తు మార్గమధ్యంలో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబీకుల వివరాల ప్రకారం మృతుడికి గతంలో హార్ట్ ఆపరేషన్ జరిగిందని ప్రస్తుతం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు అప్పుడప్పుడు మృతుడు చేపూర్ గ్రామంలోని క్షత్రియ కాలేజీ పక్కన ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి గుడికి వచ్చి పోతుంటాడు అదే విధంగా శుక్రవారం రాత్రి గుడికి వచ్చి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు అనారోగ్య సమస్యలతో చనిపోయాడని కుటుంబీకులు అన్నారు. అతని మరణంలో ఎవరిపై ఎటువంటి అనుమానం లేదని తన తమ్ముడు విష్ణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేసిన బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ మే 31**

దుబ్బాక మునిసిపల్ చెల్లాపూర్ రెండవ వార్డు లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవ లక్ష్మి సంజీవరెడ్డికృషి తో నేడు దుబ్బాక లత మధు మంజూరు అయినా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని బాధిత కుటుంబ ఇంటి వద్ద అంజేసిన నాయకులు గోనెపల్లి సంజీవరెడ్డి, వార్డు అధ్యక్షులు దుబ్బాక రవి,బోట్ల

## సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలి..

- పేద కుటుంబాలకు, పేద విద్యార్థుల కు భరోసా గా నిలవాలి...
- సిద్దిపేట పద్మశాలి సమాజ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట పవర్:**

సిద్దిపేట నియోజకవర్గం లోని నూతనంగా ఎన్నికైన పద్మశాలి సమాజం కార్యవర్గం సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని కలసారు.. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు చేనేత టవల్స్ తో వారిని సన్మానించారు. సమాజ శ్రేయస్సు కు నిత్యం పాటు పడాలని, సమాజం లో ఉండే పేద కుటుంబాల ను, పేద విద్యార్తుల చదువు లకు అండగా నిలిచి భరోసా నివ్వాలని సూచించారు.. సమాజం ఐక్యత తో మరింత ముందుకు సాగాలన్నారు పద్మశాలి



# నాడు పల్లెల్లో ప్రగతి వెలుగులు.. నేడు ప్రగతి విలవిల..

- నాడు అభివృద్ధి పరుగులు పెట్టిన గ్రామాలు..
- కెసిఆర్ ప్రభుత్వం లో పంచాయతీ లకు నెలనెలా 275 కోట్లు...
- నాడు ఆదర్శ గ్రామాలు.. అవార్డులతో విరాజిల్లిన తెలంగాణ.. నేడు వెనుకంజ..
- ఒక వైపు చెత్త కుప్పలు... మరో వైపు పంచాయతీ అప్పుల కుప్ప లు..
- అప్పుల్లో పంచాయతీ కార్యదర్శి లు...
- పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ ప్రతి రోజు చేపట్టాలి..
- పల్లె ప్రకృతి వనాలు, డంప్ యార్డ్, నర్సరీ నిర్వహణ కొనసాగించాలి...
- మొక్కలు నాటేందుకు ముందస్తు ప్రణాళిక చేయాలి...
- గ్రామాల అభివృద్ధి పై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు .

**సిద్దిపేట పవర్ ప్రతినిధి:**

గత ప్రభుత్వం లో పల్లెలు ప్రగతి పరుగులు పెట్టాయని.. గత 18 నెలలు గా పల్లెల్లో ప్రగతి విలవిలా అయిందని ఎన్నో ఆదర్శ గ్రామాలు, ఎన్నో అవార్డు లు సాధించిన తెలంగాణ నేడు అవార్డు లో వెనక అయిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు గారు అన్నారు.. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో చిన్నకోడూరు, నంగునూర్ మండలాల గ్రామాల అభివృద్ధి పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా అభివృద్ధి పై ఆరా తీశారు.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పల్లెలు ప్రగతి పరుగులు పెట్టాయని గత 18 నెలలుగా గ్రామాల అభివృద్ధి ఎక్కడిక్కడ ఆగిపోయాయని, గత ప్రభుత్వం లో కెసిఆర్ గారు గ్రామాల అభివృద్ధి కి నెలనెలా రూ. 275 కోట్లు ఏటా రూ. 3330 కోట్లు ఇచ్చమని గుర్తు చేశారు. నేడు పల్లెల్లో పంచాయతీ పారిశుధ్యం లోపించి చెత్త కుప్పలు గా మారాయని, మరో వైపు పంచాయతీ లు అప్పుల కుప్ప గా మరాయాన్నారు... పంచాయతీ పరిపాలన గాడి తప్పిందని. అధికారులు దృష్టి పెట్టి అభివృద్ధి పనులు కొనసాగించాలని, ప్రజలకు అందుబాటు లో ఉండాలన్నారు..

సిద్దిపేట నియోజకవర్గం లో అంటే ఆదర్శ గ్రామాలకి అవార్డు లకి పెట్టింది పేరు అని నియోజకవర్గం లో 45 అవార్డు లు తెచ్చుకున్నమని అదిశగా గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెట్టించి ఆదర్శం గా నిలపాలని, పెండింగ్ పనుల పై దృష్టి పెట్టాలని సూచించారు.. పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ ప్రతి రోజు జరగాలని చెప్పారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనం ప్రజలు సద్వినియోగం చేసుకోనే విధంగా చూడాలని, నర్సరీ లు మొక్కల నాటెందుకు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని కోరారు.. నీళ్ల కొరత ఉండకుండా చూడాలని, గత ప్రభుత్వం లో ఎన్నో ఆదర్శ గ్రామాలు గా విరాజిల్లింది సిద్దిపేట అలాంటి సిద్దిపేట ను అ స్పూర్తి ఎప్పటికి కొనసాగించాలని కోరారు. పల్లెలో అభివృద్ధి కొనసాగించెందుకు సమన్వయం తో పని చేసి గ్రామానికి సిద్దిపేట లు మంచి పేరు తేవాలని చెప్పారు.. నిధుల కొరత ఉంటే నా దృష్టి కి తీసుక రావాలని చెప్పారు..





## మంత్రి ఉత్తమ్ కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

**సిద్దిపేట జిల్లా:**

సకాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్‌కి జ్ఞానం ఉందో లేదో తెలియదని విమర్శించారు. కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదని అంటున్నారని.. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన రంగనాయక సాగర్ నుంచి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇవాళ (శనివారం) సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు.

కాళేశ్వరంతో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని... మరి రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని వెల్లడించారు. కాళేశ్వరంతో ఉపయోగం లేదని అన్నోళ్లకి పండిన పంట తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు పారుతున్నాయని తెలిపారు. ఒకరిని చూసి మరొకరు మిత్తికి తెచ్చి పండుగలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. రైతులు ఏడాదంతా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

**కేసీఆర్ బతుకుదెరువు చూపించారు..**

'మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టులతో అనుసంధానం చేసుకున్నాం. కాలమైనా, కాకపోయినా కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించుకుంటున్నాం. కొంతమంది మూర్ఖులు హైదరాబాద్‌లో కూర్చుని ఏం తెలియకుండా మాట్లాడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ బతుకుదెరువు చూపించారు. రేవంత్ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసింది. ఈ రోజు కేసీఆర్ లేని లోటు ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఏమైనా ప్రయోజనం ఉందా అని హరీష్‌రావు ప్రశ్నించారు..



## దుబ్బాకలో ఘనంగా అహల్యా బాయ్ హోల్కర్ వ 300 జయంతి వేడుకలు

**ప్రధానినరేంద్ర మోదీకి పాల అభిషేకం**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ మే 31**

సిద్దిపేట దుబ్బాక పట్టణ కేంద్రంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బీజేపీ దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ చింత సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ లోకమాత అహల్యాబాయ్ హోల్కర్ 300వ జయంతి వేడుకలు ఒక గొప్ప రాణి ఆమె అపరమైన శివభక్తురాలని ఆమె కేవలం మహారాణి మాత్రమే కాకుండా దయామైరాలని చరిత్రలో ఒక గొప్ప మహిళ పాలకురాలని అందుకే ఆమె లోకోమాత అని పిలుస్తారు, ఈ సందర్భంగా సేవన్ను కొనియాడారు,జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ చేశారు.అనంతరం 14 రకాలు,ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచినందుకు నరేంద్ర మోదీకి పాల అభిషేకం చేశారు.ఈ ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుమల్ రెడ్డి,బీజేపీ మూడవ వార్డు కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి,దిశా కమిటీ మెంబర్ సుంకోజు ప్రవీణ్ కుమార్,బీజేపీ జిల్లా నాయకులు పుట్ట వంశీ,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాజుల భాస్కర్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మల్లుగారి రమణరెడ్డి, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు నేహాల్ గౌడ్, పట్టణ నాయకులు ఆకుల నరేష్,గట్టు ప్రసాద్,యాదవ రెడ్డి ఆస రాజు, బైండ్ల నారాయణ ,బూత్ అధ్యక్షులు పెంటం కిషన్, బెల్లె సంజయ్ ,కారంకంటి రాజు, ఎల్లగౌడ్ వనం యాదయ్య, జ్యోతి రాజ్ ,కాజీపురం యుగంధర్, పి. నవీన్,పెంటం మహేష్, పల్లెమనోజ్ గౌడ్, దుద్దెడ సుగుణ . దుద్దెడ. లక్ష్మీ. మధులత .వేములవాడ లక్ష్మీ. తదితరులు పాల్గొన్నారు.








## సిద్దిపేట మలబార్ గోల్డ్ డైమండ్ నూతన సిల్వర్ ఫస్ట్ షో ప్రారంభం

**31మే నుండి 09 జూన్, 2025 వరకు అందుబాటులో**

**సిద్దిపేట మే31**

మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూంలోనూతన సిల్వర్ షో ప్రవేశపెట్టారు అందులో భాగంగా సిద్దిపేట మలబార్ షోరూం లో "వెండి ఆభరణాల ప్రదర్శన". నిర్వహించారు ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ & డైమండ్స్ మేనేజెమెంట్ టీం మెంబెర్స్ మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు..ఈ ప్రదర్శనలో సిల్వర్ ఆభరణాల ఎమ్మార్పీ పై 10% తగ్గింపు, సిలన్జ్ ఆర్టికల్ పై 25% తగ్గింపు తరుగు చార్జీల పై, సిల్వర్ ఆర్టికల్స్ & అంక్లెట్లు పై 0% తరుగు చార్జీలు & ప్రత్యేక తగ్గింపు మరియు వెండి వస్తువుల పై ప్రత్యేకమైన ఆఫర్లను పొందవచ్చని ఈ ప్రదర్శన కేవలం మలబార్ గోల్డ్ డైమండ్స్ సిద్ధిపేట్ షోరూంలో 31 మే నుండి 09 జూన్, 2025 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.. మలబార్ గోల్డ్ & డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందని. మలబార్ గోల్డ్ & డైమండ్స్ వేగంగా పెరుగుతు నమ్మకమైన జ్యూవెల్లరి గా బ్రాండ్ మలబార్ గ్రూప్ కి సంభందించిన మూలమైన సంస్థ, ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటాని సామజిక సంస్థాగత రూపంలో ఆరోగ్య, ఉచిత విద్య నిరుపేదలకు గృహనిర్మాణం, మహిళా సాధికారత ఇంకా నిరాకరణ రక్షణ విభాగాలలో తమవంతు సాయం అందిస్తామన్నారు. మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఆభరణాల విక్రయ వాపారంలో ఒక ప్రత్యేకత ఏరరుచుకుంటూ ఇండియా, సింగపూర్, జీ.సి.సి మొదలగు దేశాలలో 390 షోరూంలతో విస్తరించుకొనికస్టమర్ల సహాయంతో ముందుకు సాగుతున్నామన్నారు..ఈ కార్యక్రమంలో డైరెక్టర్ షరిక్ షరాఫ్, మేనేజర్ శివ,మార్కెటింగ్ మేనేజర్ వజీద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..




## సిద్దిపేట పవర్ న్యూస్ రిపోర్టర్ వాళ్ళ పెద్ద కూతురు జన్మదిన వేడుకలు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ మే 31**

దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలో సిద్దిపేట పవర్ రిపోర్టర్ రాజు వాళ్ళ కూతురు శివాని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధువులు మిత్రులు ఆమె అమ్మ నాన్న చెల్లి తమ్ముడు తాత అమ్మలుతోటి మిత్రులు కేకు కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న తోటి విద్యార్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## చలో వరంగల్ కు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**జగదేవ్ పూర్ మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు చలో వరంగల్ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు ఆధ్వర్యంలో వరంగల్ కు బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ మాదిగ జాతి ముద్దుబిడ్డ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఢిల్లీలో అవార్డును అందుకుని తెలంగాణకు తొలిసారిగా వచ్చిన సందర్భంగా చలో వరంగల్ కార్యక్రమం వెళ్లడం జరిగిందని అన్నారు. ఈ పద్మశ్రీ అవార్డు మన జాతికి అంకితం చేసిన మందకృష్ణ మాదిగ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కడప కుమార్ పీర్లపల్లి ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షులు అబ్బి నర్సింలు ఎర్ర సాయిలు బి బి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీరప్ప స్వామి దేవాలయానికి భూమి పూజ

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**కురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి జగదేవపూర్ మండలం చాట్లపల్లి గ్రామంలో భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెద్దమనిషి చంద్రయ్య, కొండయ్య లింగం రాజు మల్లయ్య రవి నరసింహులు కనకయ్య బీరయ్య అనిల్ కృష్ణ తిరుపతి కొండమల్లు తదితరులు పాల్గొన్నారు.





## రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా షాపు రసీదు తీసుకోవాలి

**సిద్దిపేట పవర్:**

సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్న సీడ్స్ & ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, అర్బన్ వ్యవసాయ అధికారి శ్రీనాథ్ నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్

**ఎం వో యూ. వసంత రావు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ఐసీఆర్ శాస్త్రవేత్తలు జగదేవపూర్ మండలంలోని వట్టిపల్లి బస్వాపూర్ గ్రామంలో పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు మట్టి నమూనా సేకరణ విధానం మట్టి పరీక్షల వలన కలిగే లాభాలను వివరించారు. అలాగే వరి పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలను సూచించారు. వరి పంటనీ నష్టపరిచే కాండం తొలుచు పురుగు నివారణ గురించి వివరించడం జరిగింది. అలాగే రసాయన ఎరువులతో పాటు పచ్చిరొట్ట పంటలు, జీవన ఎరువులు వాడుతూ అధిక దిగుబడి పొందవచ్చని అధిక సాంద్రత ప్రత్తి సాగు యాజమాన్య పద్ధతుల గురించి శిక్షణ ఇవ్వడం, అలాగే ప్రకృతి సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు యఫ్ పివో స్థాపన వల్ల కలిగే లాభాలు, అలాగే వరిలో వాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రైతులు విత్తనాలు కొనే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త డాక్టర్ యన్ ప్రతాప్ రెడ్డి నారం శాస్త్రవేత్త డాక్టర్ శివరాంనే సి ఆర్ ఐ ది ఏ శాస్త్రవేత్త డాక్టర్ షాలిని జగేదేవపూర్ మండల ఏవో వసంతరావు ఏఈఓ కృష్ణ రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.





## బీరప్ప స్వామి దేవాలయానికి భూమి పూజ

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

కురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి జగదేవపూర్ మండలం చాట్లపల్లి గ్రామంలో భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెద్దమనిషి చంద్రయ్య, కొండయ్య లింగం రాజు మల్లయ్య రవి నరసింహులు కనకయ్య బీరయ్య అనిల్ కృష్ణ తిరుపతి కొండమల్లు తదితరులు పాల్గొన్నారు.



## సి పి ఐ సహాయ కార్యదర్శి గా రామగల్ల నరేష్

**చేర్యాల, మే 31 ( సిద్దిపేట పవర్)** భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)చేర్యాల మండల మహాసభ లో ఈరోజు మండల సహాయ కార్యదర్శిగా రామగాళ్ళ నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది...ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ కి జిల్లా నాయకత్వానికి చేర్యాల మండల ,గ్రామ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు..అదే విధంగా పార్టీని బలోపేతం చేస్తూ కార్మిక ,కర్షక ,విద్యార్థి ,మహిళ , శ్రామిక జన సమస్యలపై పోరాటం చేస్తానని తెలియజేస్తూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున అని తెలిపారు..



# ప్రజా ప్రభుత్వం లో వ్యవసాయనికి పెద్ద పీట

- ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేద వారికి అందాలి
- రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ
- కలెక్టర్లు వెళ్లి రైతులు కలుస్తున్నారు
- ఎరువుల కొరత లేదు
- 95 శాతం ధాన్యం సేకరణ పూర్తి
- ప్రజల జీవన విధానం లో మార్పు ప్రజా ప్రభుత్వం లక్ష్యం
- భూ భారతి చట్టం పేదల చుట్టం
- రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**సిద్దిపేట పవర్ ప్రతినిధి;**

సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక,ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, తదితర అంశాలపై , వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి,ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ సంగారెడ్డి క్రాంతి వల్లూరు ,మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహీం లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

మంత్రి కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ లకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు.మంత్రులు ఉమ్మడి జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ధాన్యం సేకరణ, వ్యవసాయం,ఇందిరమ్మ ఇండ్లు,భూ భారతి చట్టం పై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్లు ఉమ్మడి జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు పై మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి అటవీ, పర్యావరణ,పర్యాటక దేవాదాయ ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రజా సంక్షేమ పథకాలు అందాలన్నారు.

తెలంగాణా రాష్టం దేశంలోనే ధాన్యం పండించడంలో మొదటిస్థానంలో ఉందన్నారు. రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిస్తున్నామన్నారు.ధాన్యం పండించడమే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారన్నారు.

సన్నారకు బోనస్ తో రైతులు పంటలు పండించడానికి మరింత ముందుకు వస్తున్నారు అన్నారు. కలెక్టర్ లే వెళ్లి నేరుగా రైతులను కలుస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల 5 లక్షలు రూపాయలు చెల్లిస్తున్నామని, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు అదనంగా 20% శాతం ఇండ్లు ఉందని కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో వ్యవసాయనికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ధరణితో లో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. రైతులకు ఎలాంటి ఎరువుల, విత్తనాల కొరత లేదని పూర్తి స్థాయి లో స్టాక్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లాలో 95 శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందన్నారు.అకాల వర్షం తో తడిసిన ధాన్యాన్ని కూడా కొంటాం అని రైతు కళ్ళం లో ఉన్న చివరి గింజ వరకూ సేకరిస్తాం అన్నారు. సమాజంలో ప్రజల జీవన విధానంలో మార్పు ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అరులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలని,ప్రజా ప్రభుత్వం లో నూతన భూ భారతి చట్టం తీసుకొని రావడంతో రైతులు ,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. భూ భారతి చట్టం తో రైతులు కార్యాలయ చుట్టూ ,కోర్టుల చుట్టూ తిరిగే అవకాశం లేదన్నారు. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ వేసి చెత్త నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా కరెంటు సమస్య రాకుండా చూడాలని అధికారం ఆదేశించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేకుండ చుడలని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం లో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని,ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

ధాన్యం కొనుగోలు పూర్తిగా కొనుగోలు చేయాలని, పాఠశాలకు పున: ప్రారంభం లో పాఠశాలలు పరిశుభ్రం చేయాలని సరిపడా సిబ్బంది ఉన్నారా లేదా అని అధికారులు దృష్టి సారించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ధాన్యం సేకరణ పై ఏప్రిల్ మాసం నుండి ప్రత్యేక కార్యాచరణను రెవెన్యూ సిబ్బందితో అమలు చేస్తున్న మన్నారు. సంగారెడ్డి జిల్లాలో 218 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేశామని. ఈ 218 ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఇప్పటికే 127 కేంద్రాల్లో దాన్యం సేకరణ పూర్తయిన తెలిపారు. ఇప్పటివరకు 250 కోట్ల రూపాయలు రైతులు





అకౌంట్లో జమ చేశామన్నారు. అనుకోకుండా వచ్చిన వర్షానికి కొంత ధాన్యం తడిసిందని తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లర్లు మాట్లాడి పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో చాకచక్యంగా ఉంటూ నిర్మాణాలను పరిశీలిస్తున్నమన్నారు. నిర్మాణాలు ఎలాంటి సమస్యలు ఎత్తకుండా జాగ్రత్తగా తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక చట్టం భూభారతి కొండాపూర్ మండలంలో పూర్తిస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించామని ఇప్పటివరకు 1718 దరఖాస్తులు వచ్చాయని వాటిని త్వరిత గతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు.విత్తనాలు ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవచ్చు అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నామని విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ రబీ సీజన్లో 2.90.414 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటి వరకు కొనుగోలు చేసినట్లు గతంలో కంటే ఈ సీజన్లో సుమారు 29,000 వేల మెట్రిక్ టన్నుల అదనంగా ధాన్యం కొనుగోలు. చేసామన్నారు. 555.79 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపులు చేశామని 69,800 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని,236 కేంద్రాలు కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగింది సన్న వడ్లకు బోనస్ మంజూరు చేశామన్నారు.జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టేందుకు అగ్రికల్చర్, పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విత్తన షాపులను తనిఖీ చేయడం జరిగిందన్నారు నకిలీ విత్తనాల నిర్మూలనకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు సరిపడే అందుబాటులో పెట్టుకొని రైతు వేదికల వద్దకు రైతులను పిలిపించి టోకెన్ నెంబర్లు ద్వారా అందచేసేలా చర్యలు తీసుకుంటూ రమ్మన్నారు

మెదక్ జిల్లాలో వర్షాకాలం ప్రణాళిక పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధుల విషయంలో వైద్య ఆరోగ్యశాఖ, ద్వారా కార్యచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ రబీ సీజన్ లో జిల్లాలో 3 లక్షల మేట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా,419 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 03 లక్షల 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు.700 కోట్లు రైతులకు చెల్లించినట్లు తెలిపారు ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లు సిద్దిపేట జిల్లాకు మంజూరైన వాటికి ప్రొసీడింగ్స్ అందిస్నున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహీం, ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు ,ఆర్డీవోలు, పాల్గొన్నారు.



## ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబీకులకు బిఆర్ఎస్ పార్టీ అండ

**ఆర్థిక సాయం అందజేసి పరామర్శించిన మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీశ్ రావు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**హుస్నాబాద్ మే 31 ( సిద్దిపేట పవర్) :** గత నెల 27 వ తేదీన కోహెడ మండలం బస్వాపూర్ లో రాంపూర్ క్రాసింగ్ వద్ద ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బస్వాపూర్ గ్రామానికి చెందిన తాడెం సారయ్య బండోజు గణేష్ మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి BRS పార్టీ తరుపున 5 లక్షల రూపాయల చెక్కులను బస్వాపూర్ లోని వారి ఇంట్టివద్దకు వెళ్లి మాజీ మంత్రి హరీశ్ రావు హుస్నాబాద్ మాజీ ఏమ్మెల్యే సతీష్ కుమార్ తో కలసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దని కోల్పోవడం బాధాకరమని వారి మృతి తీరని లోటు అని వారి కుటుంబాలకు BRS పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసేది గొప్ప పార్టీ సీపీఐ మాత్రమే

- సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్
- చేర్యాలలో ఘనంగా సీపీఐ మండల 13వ మహాసభ

**చేర్యాల మే 31 ( సిద్దిపేట పవర్)**

చేర్యాల : పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసేది గొప్ప పార్టీ సీపీఐ మాత్రమేనని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. చేర్యాల పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేర్యాల మండల 13వ మహాసభలు చేర్యాల పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని హనుమాన్ టెంపుల్ నుండి సిపిఐ పార్టీ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు ర్యాలీగా బయలుదేరి షాదిఖాన ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు సిపిఐ మండల నాయకుడు కత్తుల భాస్కర్ రెడ్డి, అరిగే కావ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాటి భారత స్వతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో ముఖ్యపాత్ర వహించి పేదోడి నమ్మకాన్ని, పేదోడి ధైర్యానికి నిలువెత్తు రూపకంగా సిపిఐ పార్టీ ఉందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ పూర్వవైభవం తెచ్చే విధంగా అందరూ కష్టపడాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంతంలో జరిగిన అనేక ప్రజా సమస్యల పై, రాజకీయ నాయకులు చేసిన అవినీతి పనులపై, సామాన్య ప్రజల త్రాగు, సాగు, ప్రజాసంక్షేమ పథకాల పంపకాల విషయంలో పేదవారికి ఇండ్ల పట్టాల పంపిణీ, డబల్ బెడ్ రూమ్, కొత్త పెన్షన్లు ఇలా అనేక విషయాల్లో అధికారులతో, నాయకులతో కొట్లాడి పేద ప్రజలకు మేలు చేశామన్నారు. సిపిఐ పార్టీ సాయుధ రైతాంగ పోరాటంతోపాటు ఎంతోమంది పీడిత వర్గాల, బడుగు బలహీన వర్గాల తరపున పోరాటాలు ఈ దేశంలో, రాష్ట్రంలో ఏ పార్టీలు చేయలేదన్నారు. పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసేది ఒక్క సిపిఐ పార్టీ మాత్రమే అని సూర్యచంద్రులు ఉన్నంతవరకు సిపిఐ పార్టీ పేదవారి గుండెల్లో పదిలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, పొన్నబోయిన మమత, కత్తుల భాస్కర్ రెడ్డి, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్మోహన్, వలబోజు నరసింహాచారి,జెర్రిపోతుల జనార్ధన్, రామగల్ల నరేష్,అరిగే కావ్య, నంగి కనకయ్య, ఈరి భూమయ్య, గూడెపు సుదర్శన్, పోషబోయిన పరమశేఖర్, పొన్నబోయిన శ్రీనివాస్, కర్రే అంజనేయులు, సత్తాల మహేష్, పొన్నబోయిన మహేందర్, బూరుగు సత్తయ్య, బండారి సిద్దయ్య, కడుదూరి పుల్లారెడ్డి, ఇర్రి బాల్ రెడ్డి, మనేపల్లి కిష్టయ్య, ఇమ్మడి శ్రీనివాస్, నంగి సత్తయ్య, బంగారు ప్రేమ్ కుమార్, బూర సీతారామయ్య, నంగి అనిల్, చుంచు అశోక్, శెట్టి శ్రీకాంత్, గూడెపు సంతోష, గజ్జల సురేందర్, ఎండి యాసీన్, బస్వరాజు నర్సయ్య, చిగుళ్ల నాగరాజు, ఎనుముల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

